
పెదకాకానిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న రాష్ట్ర ట్రిబ్యునల్ కోర్టు చైర్మన్ హరినాథ్


చినకొండ్రుపాడు హైస్కూల్లో మువ్వన్నెల పతాకంతో విద్యార్థుల నృత్య ప్రదర్శన


శివాలయంలో జరిగిన వేడుకల్లో చైర్మన్ ఎ. శివ శంకరరావు, ఏసీ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి


పెదకాకాని ప్రాథమిక పాఠశాల వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొన్న సర్పంచి గోళ్ల స్వరూపరాణి


ఏఈఓ సైపుద్దీన్‌కు అవార్డును అందజేస్తున్న ఎన్జీ రంగా వర్సిటీ వీసీ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి

ఊరూ వాడా త్రివర్ణ శోభితం


జెండా ఆవిష్కరిస్తున్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కె.సుబ్బారావు


వివా, వీవీఐటీలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్


మిట్టపల్లి ఇంజనీరింగ్ కళాశాలలో పతాకాన్ని ఎగురవేస్తున్న సెక్రటరీ ఎంబీవీ సత్యనారాయణ


వివా వీవీఐటీలో జరిగిన వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శన


పెదకాకాని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ తుల్లిమల్లి

- ఘనంగా పంద్రాగస్టు వేడుకలు
- ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయాల్లో పతాకావిష్కరణలు

ప్రత్తిపాడు: జాతీయ పతాకం రెపరెపలాడింది. గ్రామ గ్రామాన మువ్వన్నెల జెండా సగర్వంగా నింగికెగసింది. 77వ స్వాతంత్ర్య దినోత్సవం మంగళవారం అట్టహాసంగా జరిగింది. యనమదల హెచ్ఈ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం జయరత్నకుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పీసీ కమిటీ చైర్మన్ షేక్ సుభాని జాతీయ జెండాను ఎగురవేశారు. చినకొండ్రుపాడు హైస్కూల్లో జెండా ఆవిష్కరణ అనంతరం పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ. 10 వేల నగదు బహుమతులు అందించారు. ప్రత్తిపాడు శ్రీనివాస హైస్కూల్, గొట్టిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ విప్పాల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రత్తిపాడు సీపీఐ కార్యాలయంలో సీపీఐ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు, ముస్లిం లీగ్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బషీర్‌అహ్మద్ జెండా జెండా ఆవిష్కరించారు. పుల్లడిగుంట పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ షేక్ పర్వీన్ సుల్తానా, కుర్నూతలలో సర్పంచ్ గోపాలకృష్ణ, కొత్త మల్లాయపాలెంలో సర్పంచ్ కుందూరి లక్ష్మారెడ్డి, పాత మల్లాయపాలెంలో కాసు పద్మావతిలు జెండాను ఆవిష్కరించారు. నడింపాలెంలో పోతురాజు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా దివ్యాంగులకు, వృద్ధులకు దాతల సహకారంతో దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. తొలుత ఏపీడీసీఎల్ ఏఈ ఎ.శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. వింజనంపాడు కిట్స్ కళాశాలలో 77వ పంద్రాగస్టు వేడుకల్లో కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్‌సిసి విద్యార్థులు ప్రత్యేక పరేడ్ నిర్వహించారు. కళాశాల సెక్రటరీ శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు పాల్గొన్నారు. తుమ్మలపాలెం మిట్టపల్లి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాలల కార్యదర్శి మిట్టపల్లి సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ ఎస్.గోపికృష్ణలు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

పెదకాకాని: దేశాభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఎన్‌సీసీ గుంటూరు గ్రూపు హెడ్‌క్వార్టర్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం. చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని వివా వీవీఐటీ సంస్థల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కల్నల్ చంద్రశేఖర్ ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకలకు కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కల్నల్ ఎస్ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, ఐక్యత వల్ల ప్రపంచ దేశాల్లో భారత్‌కు ప్రత్యేక స్థానం ఉందని, దాన్ని నేటి యువత కాపాడాలని ఆయన తెలిపారు. వివా, వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ ఎందరో దేశభక్తుల ప్రాణత్యాగ ప్రతిఫలమే నేటి స్వాతంత్ర్యమని తెలిపారు. విద్యార్థులంతా దేశంపై గౌరవం కలిగి ఉండాలని సూచించారు. విశ్రాంత డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు శతాబ్దాల సుదీర్ఘ పోరాటం అనంతరం దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించిందని, విద్యార్థులు వాటి విలువను అర్థం చేసుకుని క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో వీవీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. మల్లికార్జునరెడ్డి, వివా ప్రిన్సిపాల్ సీహెచ్. సరళ, ఐబీ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ మాధవి, కళాశాల ఎన్‌సీసీ అధికారులు బిబస్ బాషా, ఆళ్ల శ్రీవాణి, ఫిజికల్ డైరెక్టర్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెదకాకాని: ఎందరో అమర వీరుల పోరాటాలు, త్యాగాల ఫలితమే మనం జరుపుకుంటున్న స్వాతంత్ర్య దినోత్సవమని ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు అన్నారు. పెదకాకాని మండలంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులతో కలసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తుల్లిమిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ నాయకత్వంలో బ్రిటిషు వారిని దేశం నుంచి తరిమికొట్టడానికి ఎందరో మహనుభావులు పోరాటాలు చేశారని తెలిపారు. జైలుశిక్షలు అనుభవించడమే కాకుండా ప్రాణత్యాగాలు కూడా చేశారని చెప్పారు. మహనీయులు చూపిన మార్గంలో నడుచుకుంటూ ప్రతి పౌరుడూ దేశ ప్రగతికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ళ జ్యోతి, ఎంపీడీవో బి.వి. మల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు బంగారు మరియమ్మ, కో– ఆప్షన్ సభ్యుడు షేక్ జాకీర్ హుస్సేన్, ఎంఈవో – 2 శంకర రాజు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చాగంటి మురళీమోహన్‌రెడ్డి, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

పెదకాకాని మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పెదకాకానిలో గల దేవాదాయశాఖ రాష్ట్ర ట్రిబ్యునల్ కార్యాలయంలో చైర్మన్ కె.వి.ఎల్. హరినాథ్ జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ట్రిబ్యునల్ మెంబర్ మువ్వా పద్మ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, స్టాండింగ్ కౌన్సిల్స్, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో పాఠశాల చిన్నారులతో కలసి తహసీల్దార్ పి. రత్నం జెండా వందనం చేశారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు. పెదకాకాని శివాలయంలో ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఏసీ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, పాలక వర్గం సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. పెదకాకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పుసులూరి ప్రవీణ దీప్తి జాతీయ జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. పెదకాకాని బాజీనగర్‌లో పాఠశాలలో జరిగిన 77వ స్వాతంత్ర్య వేడుకల్లో గ్రామ సర్పంచి గోళ్ల స్వరూపరాణి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మాతంగి నిర్మల, బండారు మరియమ్మ, వార్డు మెంబరు షేక్ సర్తాజ్, పార్టీ నాయకులు గోళ్ల శ్యాంసుఖర్జీబాబు, షేక్ నజీర్, ఆరిఫ్ పాల్గొన్నారు.

ఆర్‌వీఆర్‌జేసీలో...

గుంటూరు రూరల్: నవ భారత నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని ప్రొబెషనరీ డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ ఆదిమూలపు సాయిశ్రీ తెలిపారు. మంగళవారం చౌడవరం గ్రామంలోని ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో 77వ స్వాంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా వందన సమర్పణ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్.శ్రీనివాస్, సెక్రటరీ కరస్పాండెంట్ ఆర్.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళ్లం ఇంజినీరింగ్ కళాశాలలో...

ప్రతి విద్యార్థి సమాజాభివృద్ధికి కృషిచేస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని కళ్ళం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చౌడవరం గ్రామంలోని కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్‌బీ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చలపతి ఫార్మసీ కళాశాలలో...

చలపతి ఫార్మసీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామారావు జెండా ఆవిష్కరణ చేశారు. చలపతి విద్యాసంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు తదితరులున్నారు. పొత్తూరు గ్రామంలోని కేర్ డెంటల్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ మొహిద్దీన్, డైరెక్టర్ సమీనాబాజీన్, హెచ్‌వోడీ మహబూబ్, తదితరులున్నారు.

చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో..

లాం గ్రామంలోని చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. చలపతి విద్యాసంస్థల అధినేత వైవీ ఆంజనేయులు జెండా ఆవిష్కరణ చేశారు. వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. పదవతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, ఇంటర్ విద్యార్థులు 40 మందికి రూ.1,25,000 నగదు పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు, పాఠశాల హెచ్‌ఎం జె.శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ బత్తుల జోజిబాబు, పారిశ్రామికవేత్త తిరుపతిరావు, కరణం నరసింహారావు పాల్గొన్నారు.

కిట్స్ కళాశాలలో...

గుంటూరు రూరల్: నేటి ఆధునిక కాలంలో సాంకేతిక విద్యలో నైపుణ్యతలు సాధించి ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు ఎదగాలని కిట్స్ కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. మంగళవారం వట్టిచెరుకూరు మండలం వింజనంపాడు గ్రామంలోగల కళాశాలలో ఏర్పాటు చేసిన 77వ స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. కళాశాల కార్యదర్శి కోయి శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు తదితరులున్నారు.

కాకుమానులో...

కాకుమాను: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామినేని శ్రీనివాసరావు, కాకుమాను జడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్ బేగం మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జె.ప్రసాదరావు, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ కెఎఫ్.కెనడీ,జాతీయ జెండాలను ఎగురవేశారు. తమ విధులను సక్రమంగా నిర్వహిస్తు సకాలంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్న గ్రామ సచివాలయ సిబ్బందికి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. మండల ఉపాధ్యక్షుడు పెదపూడి కపిల్, మండల కో–ఆప్షన్ సభ్యుడు షేక్ సుభాని(టీవీ మెకానిక్), కాకుమాను ఎంపీటీసీ కానుగుల పరమేశ్వరరావు, ఎంపీడీఓ రామకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎన్జీరంగా విశ్వవిద్యాలయంలో...

గుంటూరు రూరల్: ఎంతోమంది స్వాతంత్ర్య పోరాట యోధుల త్యాగఫలం నేడు మనం జరుపుకొంటున్న స్వాతంత్ర్య దినోత్సవం అని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నగర శివారుల్లోని లాంఫాం నందున్న విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ విశ్వవిద్యాలయం పరిధిలో ఉత్తమ సేవలు అందించి, ప్రతిభ కనబరిచిన బోధన, బోధనేతర సిబ్బందికి బహుమతులు, అవార్డులు ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయం పరిధిలో లాంఫాంనందు పనిచేస్తున్న ఏఈఓ ఎండీ సైపుద్దీన్‌కు వీసీ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి మెరిటోరియస్ అవార్డును ప్రదానం చేసి అభినందించారు. వర్సిటీ అధికారులు డాక్టర్ పి.సుధాకర్, డాక్టర్ ఎ.మణి, డాక్టర్ ఎల్.ప్రశాంతి, డాక్టర్ ఎ.సుబ్బరామిరెడ్డి, డాక్టర్ పి.సాంబశివరావు, డాక్టర్ ఏవీ రమణ, రవి, తదితరులు పాల్గొన్నారు. చిన్నపలకలూరు గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో జరిగిన వేడుకల్లో జెడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు జెండా వందనం చేసి చిన్నారులకు స్వీట్లు పంచారు.

మండల పరిషత్ కార్యాలయంలో...

నగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. రూరల్ మండలం జెడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శోభరాణి, మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులున్నారు. జొన్నలగడ్డలో గ్రామ సర్పంచ్ మబ్బు శిరీష జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్మికులకు యూనిఫాం అందజేశారు. అంకిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ శ్యామల వెంకటరమణాదేవి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పదవతరగతి పూర్తి చేసి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి..

గుంటూరు రూరల్: ఎందరో త్యాగధనుల త్యాగాలకు ప్రతిఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని భారతి కన్స్యూమర్ కేర్ ప్రొడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రిపుల్ ఎక్స్ సోప్స్) సంస్థ చైర్మన్ ఎ.మాణిక్యవేల్ తెలిపారు. మంగళవారం అమరావతి రోడ్డులోని ట్రిపుల్ ఎక్స్ సోప్స్ సంస్థలో 76వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెపొందించుకోవాలన్నారు. అనంతరం నిడుముక్కల గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ఎం.పర్వీన్‌రాజు, వర్కింగ్ అధ్యక్షురాలు ఎం.దివ్యభారతిలు జెండా వందనం చేశారు. అనంతరం సంస్థ వర్కర్స్, స్టాఫ్, సూపర్‌వైజర్లుకు పండ్లు పంపిణీ చేశారు.

పెదనందిపాడులో...

పెదనందిపాడు: స్థానిక పోలీసుస్టేషన్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ జాతీయజెండాను ఆవిష్కరించారు. పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాలలో టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నాయకులు చేసిన పోరాటాలు సత్యాగ్రహాలు వలన మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, కుల మత విభేదాలు విడనాడి అందరు కలిసిమెలిసి జీవించాలని, అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. యాజమాన్య అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ వీరరాఘవయ్య తదితరలు పాల్గొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాని, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ టి.హెప్సిబాలు పతాకావిష్కరణ చేశారు. వైస్ ఎంపీపీలు షేక్ ఖాశింబి, ఎంపీడీఓ రాజగోపాల్, ఈవోపీఆర్డి సాయిలీల, ప్రత్తిపాడు మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ ఖాశింపీరా, సర్పంచ్ దాసరి పద్మారావు పాల్గొన్నారు.

చేబ్రోలు: చేబ్రోలు రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు కె.వి.గోపాలకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మహనీయుల ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. స్థానిక సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు వంద అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు.


పొన్నూరులో జాతీయ జెండా ఆవిష్కరించి, మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

మహానుభావుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

చేబ్రోలు: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాల్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తెలిపారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన 77వ స్వాతంత్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ కార్యాలయం, తహసీల్దారు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్టు కమిటీ కార్యాలయం, నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాల, మండల పరిషత్ కార్యాలయాల్లో ఎమ్మెల్యే కిలారి జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని భావించి ఆయన ఆ రంగానికి పెద్దపీట వేశారని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఎంపీపీ భవనం పద్మలీల, స్టేట్ మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైపుల్లా, స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు, బొద్దులూరి రంగారావు, షేక్ మామ, రుద్రపాటి ఆదిశేషు, దేవరకొండ గోపి, నూర్ బాషా అల్లా బక్షి, తహసీల్దారు ఎస్. శ్రీకాంత్ కేదార్‌నాథ్, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ పాల్గొన్నారు.

విద్యార్థులు దేశ పురోభివృద్ధికి కృషిచేయాలి

విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య


వేడుకల్లో మాట్లాడుతున్న చైర్మన్ లావు రత్తయ్య

చేబ్రోలు: విద్యార్థులంతా కుల, మత, వర్గ, రాజకీయ వైషమ్యాల్ని విడనాడి, భారత సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుతూ దేశ పురోభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య సూచించారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ, లారా, ఫార్మసీ, జూనియర్ కళాశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. 100 మీటర్ల జాతీయ జెండాతో యూనివర్సిటీ ప్రాంగణంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఈ ఏడున్నర దశాబ్దాల్లో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అద్భుత విజయాలతో పాటు, రక్షణ రంగాన్ని బలోపేతం చేసుకున్నామని చెప్పారు. విద్యార్థుల్లో ఎంత సృజనాత్మకత ఉంటే దేశం అంత వృద్ధిలోకి వస్తుందని సూచిచారు. వైస్ చాన్స్‌లర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ ఎం.ఎస్. రఘునాథన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు జీవితాల్ని త్యాగం చేశారన్నారు. విద్యార్థులంతా వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాల్ని అందించారు. కార్యక్రమంలో పి.శ్రీనివాసబాబు, కె. ఫణీంద్రకుమార్, జె.మోహనరావు పాల్గొన్నారు.


ఆర్‌వీఆర్‌జేసీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రొబెషనరీ డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ ఎ.సాయిశ్రీ


పీఏఎస్ కళాశాలలో జాతీయజెండా ఆవిష్కరిస్తున్న టుబాకో బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు


గ్రామ సచివాలయ సిబ్బందికి ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న జడ్పీటీసీ, ఎంపీపీ


జెండా వందనం చేస్తున్న కిట్స్ కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు

పాఠశాలకు వాటర్ కూలర్ బహూకరణ



తిక్కిరెడ్డిపాలెం (ప్రత్తిపాడు): మండల పరిధిలోని తిక్కిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం హెచ్ఎం ఎం. రత్నారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సెయింట్ మేరీస్ కాన్ఫరెన్స్ సభ్యులు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు సంయుక్తంగా పాఠశాలకు వాటర్ కూలర్ ఫ్రీజర్‌ను బహూకరించారు. నాడు–నేడు, జగనన్న గోరుముద్ద, టోఫెల్ వంటి పథకాలను ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తుందన్నారు. తమ ఊరి పాఠశాలను మరింత అభివృద్ధి చేసుకునేందుకు తమ వంతుగా చేయూతను అందిస్తామని దాతలు తెలిపారు. దాతలు ఆనందరావు, సీత, శ్రీదేవి, కమల పాల్గొన్నారు.

క్లుప్తంగా

శంకర కంటి ఆసుపత్రిలో స్వాతంత్ర్య వేడుకలు



పెదకాకాని: శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శంకర కంటి ఆసుపత్రిలో 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ముఖ్య వైద్యాధికారి సుధాకర్ పొట్టి జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా ఉచిత కంటి చికిత్సల్లో భాగంగా క్యాంప్ పేషెంట్ల రవాణా నిమిత్తం హెచ్‌డీబీ ఫైనాన్సియల్ సర్వీసెస్ రూ. 35 లక్షల విలువైన 55 సీట్ల ఐషర్ బస్సు తాళాల్ని ఆసుపత్రి సీఎంఓ డాక్టర్ సుధాకర్ పొట్టికి అందజేశారు. కార్యక్రమంలో సీపీఆర్ఓ ఎ. రవి చంద్ర, యూనిట్ హెడ్ త్రిపుర, మాధవి, కంపెనీ ప్రతినిధులు పి. మోహన్‌వంశీ, జోనల్ మేనేజర్ డి. శంకర్, హెచ్ఆర్ పవన్‌కుమార్, క్లస్టర్ మేనేజర్లు పాల్గొన్నారు.

వైభవంగా చోవా కోక్ సుయి జయంతి



పెదకాకాని: స్థానిక శివాలయంలో మంగళవారం సత్ గురువులు చోవా కోక్ సుయి (ఎంసీకేఎస్) జయంతిని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల ఉన్న ఆయన శిష్యులు, యోగా సాధకులు శివాలయానికి చేరుకున్నారు. ఆచార్య గురుమాత కమలారాజు నేతృత్వంలో ప్రత్యేక పూజలు, ధ్యాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుమాత కమలారాజు మాట్లాడుతూ విశ్వ మానవాళి శ్రేయస్సు కోసం ధ్యానం చేస్తున్నామని తెలిపారు. పెదకాకాని కేంద్రంగా గర్భ సంస్కార్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయంలో యాచకులకు, బుడిగ జంగాల కాలనీ, నంబూరు ఎస్టీ కాలనీల్లో పేదలకు, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాలో యాచకులకు సుమారు 600 మందికి అన్నదానం చేశారు. పెదకాకాని కేంద్రంగా గత ఆరేళ్లుగా ఎంసీకేఎస్ పేరిట అన్నదానం చేస్తున్నట్లు గురుమాత కమలారాజు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఆట వస్తువులు



వల్లూరు(కాకుమాను): తనకు తొలిఅక్షరం నేర్పి తన జీవితానికి ఒక అర్థం చూపించిన అంగన్‌వాడీ కేంద్రానికి ఎప్పుడు రుణపడి ఉంటానని మునగాల విగ్నేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని వల్లూరు అంగన్‌వాడీ మెయిన్ సెంటర్–1లో గత 20 సంవత్సారాల విద్యాబుద్ధులు నేర్చుకుని ప్రస్తుతం జీవితంలో స్థిరపడడంతో తనకు తొలి పలుకులు నేర్పిన అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఏదో చేయాలనే ఉద్దేశంతో మంగళవారం రూ.10వేల వ్యయంతో చిన్నారులకు ఆట వస్తువులను అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్త ప్రేమలత మాట్లాడుతూ జన్మనిచ్చిన గ్రామాన్ని, తనకు తొలి అక్షరపాఠాలు నేర్పిన కేంద్రాన్ని మరచిపోకుండా తన వంతుగా అంగన్‌వాడీ అభివృద్ధికి సహాయ సహకరాలు అందించడం అభినందనీయమన్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

నగరంపాలెం: గంజాయి విక్రయించే పాత నేరస్తుడ్ని గుంటూరు–1 ఎస్ఈబీ (సెబ్) స్టేషన్ పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ.26 వేలు ఖరీదు చేసే 4.8 కిలోల గంజాయి, ఒక సెల్‌ఫోన్ సీజ్ చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్డులోని గుంటూరు–2 ఎస్ఈబీ స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎస్ఈబీ గుంటూరు ఏఎస్పీ డీఎన్.మహేష్ వివరాల్ని వెల్లడించారు. ముందస్తు సమాచారంతో నల్లచెరువు 25 వీధిలో అద్దెకు ఉంటున్న షేక్ షఫీ ఇంట్లో మంగళవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అతని వద్ద గంజాయి గుర్తించారు. దీంతో అతన్ని అరెస్టు చేసి 4.8 కిలోల గంజాయి, ఒక సెల్‌ఫోన్ సీజ్ చేశామని ఏఎస్పీ చెప్పారు. గతంలో షఫీ వాహనాలకు పంక్చర్లు వేస్తూ జీవించేవాడని పేర్కొన్నారు. అయితే, 2021 నుంచి గంజాయి విక్రయించడం అలవాటు చేసుకున్నాడని పేర్కొన్నారు. అతనిపై నగరంపాలెం పీఎస్, గుంటూరు–1, 2 ఎస్ఈబీ స్టేషన్లల్లో కేసులు ఉన్నాయని చెప్పారు. ఇటీవల రాజమండ్రిలో ఓ వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి, దాన్ని పొట్లాలుగా తయారుచేసి విక్రయించేవాడని తెలిపారు. త్వరగా డబ్బు సంపాదించాలనే దురాశతో గంజాయి విక్రయాలకు పాల్పడేవాడని చెప్పారు. గంజాయి విక్రయదారులతోపాటు రవాణా చేసే వ్యక్తులను సైతం అరెస్ట్ చేస్తున్నామని పేర్కొన్నారు. పదేపదే పట్టుబడిన వారిపై ఇటీవల గుంటూరు జిల్లాలో పీడీ చట్టాలు ప్రయోగించినట్లు ఆయన చెప్పారు. ఎస్ఈబీ గుంటూరు–1 స్టేషన్ సీఐ ఎం.రమేష్, డీఎస్ఈఓ సీఐ సామినేని అంటోని రాజు, ఎస్ఐలు ఎన్.శ్రీనివాసరావు, షేక్.అరిఫ్, హెచ్‌సీ పీవీ పోతురాజు, కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.